# ప్రాణవల్లభ

"ఇంకా తప్పంతా నాదేనంటారు."
అన్నది సరస్వతి సజలనయనాలతో యెలుగుర్తాపడగా.

"హూ..." విదిలించివేశాడు ప్రకాశరావు.

"మీరు ఆలోచించరేరా..." ఎంతో ప్రాధేయపూర్వకంగా అన్నది సరస్వతి.

అతడు యేమాత్రమూ చలించలేదు. అసలు చలించదలచలేదు.

"నేనిక్కడ వుండలేను." యేడుపుని దిగమింగుకుంది.

"మంచిది."

ఆమె అభిమానం దెబ్బతిన్నది.

ప్రకాశరావుకి రాధదగ్గరనుండి ఆ ఉత్తరం వచ్చినప్పటినుంచి యేమీ బాగులేదు. ఎవరో తన గొంతు నులిమివేస్తున్నట్లు బాధపడ్డాడు.

రాధ యేమీ నిష్ఠూరంగా వ్రాయలేదు. అలా వ్రాసినా మనస్సుకి కాస్త శాంతిగా వుండేది. రాధ యెంత మంచిది. ఆ విషయం మనసులోకి వచ్చినప్పుడల్లా సరస్వతిపైని యేవగింపు కలుగుతోంది. రాధ వ్రాసింది: "వదిన యేమంటోందన్నయ్యా. ఆమెకి నమస్కారాలు చెప్పు. నువ్వేం బాధపడకన్నయ్యా, నాకు నయమవుతుంది. భగవంతుడే వున్నాడులే—" ఇంకా ఇలా నేయేమిటో దిగులు దిగులుగా వ్రాసింది. అంత దూరాన్నుంచి ఇంత చల్లగా యెలా వ్రాయగలిగిందా అని ప్రకాశరావు ఆలోచించాడు. "ఇక్కడికి రావొద్దు"—అని స్పష్టంగా వ్రాసినప్పటికీ రాధ యేమాత్రం నిష్ఠూరమాడకపోగా యెంతసౌమ్యంగా వ్రాసింది!

ప్రకాశరావుకి అందుకనే మనసులో దుఃఖంగా వుంటోంది. 'నీకు విశ్వాసం లేదురా' అని చెల్లెలు నిష్ఠూరంగా వ్రాసివుంటే అతడు మనసు నింతకష్టపెట్టుకునేవాడు కాడు.

రాధ కేమిటోజబ్బు. ఏడాదినుంచి బాధపడుతోంది. డబ్బుంటే అంతబాధ ఉండకపోను. అందుకే ఆమె కిమ్మనకుండా ఆబాధ భరించాల్సివచ్చింది. ఆమె ఎలాగో తెగించి తనకుతాను నచ్చచెప్పుకుని ప్రకాశరావుకి ఈ ఉత్తరం వ్రాసింది. రాధకి చిన్నప్పటినుంచి తల్లిలేదు. పెద్దతండ్రికొడుకు ప్రకాశరావు. చిన్నప్పటినుంచి తనతోపాటే తండ్రిదగ్గర చదువుకున్నాడు. పెద్దవాడైనాడు. ఆమె యెలాగో వ్రాసింది.

ఆమె జబ్బు యేమిజబ్బో తెలియదు.

కొంతమంది క్షయ అన్నారు. బంధువులలో తెలియకుండావుంటుందా? ఆవిషయం సరస్వతిదాకా వచ్చింది. ఆమె "అయ్యో పాపం" అనుకుంది.

ప్రకాశరావు అడిగినప్పుడు "పోనిద్దురూ...మెదలకుండా వూరుకోండి. ఆమెరాదు" అని సలహా చెప్పింది.

## 'మంజుశ్రీ'

"అది మంచిదికాదు" అన్నాడతను.

"అయితే రావొద్దని వ్రాయండి."

అతడి బాధాకరమైనముఖకవళికలను చూసి "ఏమిటో సొంత చెల్లెలైనా కాదు..." అని పైకి జార్చేసింది లోపల అనుకోవలసిన మాటలను.

"అంతగా అభిమానమైతే వో వందరూపాయలు పంపించండి. క్షయ మంచి జబ్బు కాదు."

ప్రకాశరావుకి వొళ్లు గగుర్పొడిచింది. వెంటనే అతడికళ్ళు చెమ్మగిల్లాయి. సరస్వతి యెన్నో ఉదాహరణ లిచ్చింది. క్షయవ్యాధి యెంత భయంకరమైనదో వర్ణించింది. ప్రకాశరావు కేటూ పాలుపోలేదు.

ఎంతో కష్టపడి ఇక్కడకు రావద్దు అనే సూచ్యార్థంతో ఉత్తరం వ్రాశాడు చెల్లెలికి. అతడు నిజంగా బాధకూడా పడ్డాడు. అతడి మనసు యెంతో ఆరాటపడింది. ఫస్టుఫారం నుంచీ తాను పినతండ్రివద్ద వుండి చదువుకున్నాడు. ఇవాళ తన అభ్యున్నతికి ముఖ్యకారకుడు పినతండ్రి. ఆయనకు వొక్కగానొక్క కూతురు. ఆమె నోరుతెరచి 'నేను నీదగ్గరకువచ్చి వుంటానన్నయ్యా, కొన్నాళ్ళపాటు' అనివ్రాస్తే తాను వద్దనే వ్రాశాడు.

అతడికి సరస్వతిమీద బాగాకోపమే వచ్చింది. అయితే అతడూ మానవమాత్రుడే మానవసహజమైన బలహీనతల కతడేమీ అతీతుడు కాలేదు.

రాధ మళ్ళీ ఉత్తరం వ్రాయలేదు.

చాలారోజుల తరువాత ఇన్నాళ్ళకు ఈ ఉత్తరం వ్రాసింది. ఆఉత్తరం అతడి హృదయంలో విషాదం తెచ్చిపెట్టింది. అవాళ సరస్వతి సలహామేరకు తాను కొంత డబ్బు పంపించివున్నా బావుండేది. కాని అలా పంపించలేదు. అసమర్థతవల్ల కాదు; అభిమానంవల్ల. 'నేనువచ్చి నీ దగ్గర కొన్నాళ్ళపాటు వుంటాను' అని ఆమె వ్రాసినప్పుడు 'వద్దు' అని తానువ్రాస్తూ డబ్బు పంపిస్తే ఆమె యెంతాగా నొచ్చుకుంటుందో అని శంకించాడతను. ఎంతగానో ఆలోచించాడు కాని డబ్బు యేమాత్రమూ పంపించలేకపోయాడు. భయంలాటి, సంకోచంలాటి, అభిమానం అతణ్ణి డబ్బైనా పంపనివ్వలేదు. అతడు డబ్బూ పంపించలేదు. సరస్వతి తరువాతవొక్కమారైనా హెచ్చరించకపోగా, రాధనుగురించి ఆమె క్షేమసమాచారంగురించి అడగనైనా అడగలేదు. ఇవాళ రాధ ఉత్తరం వ్రాసింది మద్రాసునుంచి. ఏదో ఆపరేషను చేశారుట.





కేసరికుటీరం ప్రైవేట్ లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14
ఆంధ్రప్రదేశ్ ఏజంట్లు:
మెసర్సు సీతారామ్ జనరల్ స్టోర్సు ఏజెన్సీస్
విజయవాడ, సికిందరాబాదు.

# ★ ప్రాణవల్లభ ★

త్వరలోనే తగ్గిపోతుందిట. క్షయ అని తాను చాలా భయపడిందట. కాని క్షయ కాదుట తన పిల్లలు అదృష్టవంతులే. ఇంకొక్క నెల రోజులు ఆస్పత్రిలో వుంటే ఇంటికి వెళ్ళొచ్చునన్నారుట డాక్టర్లు. 'భగవంతుడు వున్నాడులే'-అని వ్రాసింది. ఇంతవరకైతే ప్రకాశరావుకి ఇంత బాధవుండేది కాదు.

ఇంతకంటే విషాదకరమైన సంగతి వొకటి వ్రాసింది. దాని సారాంశం ప్రకాశరావుని తల్లక్రిందులు చేసివేసింది. అసలు రాధే అంత ఇదిగా వ్రాసింది. బాబాయి కూతురి కోసం వున్న వొక్కగానొక్క ఆధారాన్ని ఇల్లుని నాలుగొందలు తక్కువగానే అమ్మేసు కున్నాడుట. నాలుగువందలు రాధకిచ్చాడుట



బెస్తవాడు

చిత్రకారుడు : ఎస్. జనార్దన్-మద్రాసు.

పోయి. రాధ వ్రాసుంది. "ఆయన గతేం కా... అన్నయ్యా, ఎంత అభిమానస్తుడో ... యుగుడువు కదా— నేను యెన్నింటి... బద్దలు గొట్టుకునే దన్నయ్యా—అప్పుడు ... నేను ఇన్నాళ్ళనుంచీ రోగం యొం... పేరపెట్టుకున్నాను, డబ్బులేకనే గదా— ఆయన సంపాదన నీకు తెలుసు. అందు... విధిలేక నాన్నకు వ్రాశాను. నాన్న ... పని చేసాడనుకుంటే వ్రాయకపోయే ... నే నేచచ్చిపోయేదాన్ని. కనిసొది అం... మాటే అనుకో. ఏమిటో తెలీకుండా వు... ఆయన పలెతి వొకరితో వొక్క మా... చెప్పుకోడు. వచ్చాడు. డబ్బు ఇచ్చా... చాటుగా కళ్ళు తుడుచుకుని వెళ్ళిపో... భగవంతు డున్నాడులే అన్నయ్యా— ... కష్టాలు యిలా యెప్పుడూ వుండవు. ... అడిగానని చెప్పు" అని వ్రాసింది.

ఈ ఉత్తరం చూసినతర్వాత ప్రకా... రావుకి తన అల్పత్వం, మరీ మా... క్షుద్రత్వం యెంతటిదో అర్థమైంది. ... కనేవచ్చి రాగానే అతడు సరస్వతి... మండి పడ్డాడు.

ఆమె అభిమానంతో.

"నే నిక్కడ వుండలేను" అన్నది.

"మంచిది" అన్నాడతను.

"అయితే నన్ను సాయంకాలం ... మా వూరు పంపించి వెయ్యండి" అన్నది.

"నేను పంపించటమేం. వెళ్ళ... కున్నదాని విను వ్వే వెళ్ళు..." అన్నాడతను.

"ఎందుకు యెలానూ విడిపోతున్నాం గనుక, విడిపోయేముందు సఖ్యంగానే ... పోదాం. ఎలాగూ మళ్ళీ కలుసుకుంటా... లేదో..."

"మంచిది" అన్నాడతను యేమీ అ...

ఈ బెదిరింపు లిదివరకు చాలా మా... జరిగాయి. అయితే అది క్రియారూ... యీసారి పరిణమించబోతున్నది. అతి ... ఆమెను యెట్టి పరిస్థితులలోనూ ... దలచుకో లేదు. ఆ మాటే పైకి అనేశా...

"అసలు నేనేం తప్పుచేశానని! ... పణ ప్రసక్తి రానేరాదు" అని ఖండి... చెప్పింది ఆమె.

అతని ఆమాటలు మరీ కోపం తె... చాయి.

ఇంతజరిగి ఆమె కించిత్తూ బాధపడ... లేదు. జీవితపు విలువలు ఆమెకు తెలియ... లేక ఆమెదృష్టి కుటిలమైనదా - అనుకు... డతను. ఆమెతో మాటాడటమే అతని... లేదు. ఆమెకు అతడితో మాటాడాలని ... తహ గానూ వుంది. ఆమె ఆ సాయంకా... రైలుకి వెళ్ళటం యెలాగూ నిశ్చయింప... చిత్ర మేమిటంటే అతడే రైలు యొ... చాలట. అతడు వొప్పుకున్నాడు. ... అన్నది. "ఇలాంటి పరిస్థితుల్లో మీతో ...

జీవించలేను. ఏ నాటికైనా మళ్ళీ కలసి జీవించగలమని ఇద్దరికీ తోచినప్పుడు మళ్ళీ కలుసుకుందాం." "మంచిది" అన్నాడతను.

సాయంకాలమైంది. స్నో సీసాతో సహా, దువ్వెనతో సహా తన వస్తువులన్నీ సర్దుకున్నదామె. అతడు నిర్లిప్తుడుగా వుండిపోయాడు. అతడికీ బాధగానే వుంది. అయితే అభిమానం అడ్డువస్తోంది.

తీసుకువెళ్ళి రైలు యెక్కించాడు.

ఆమె కళ్ళు చెమ్మగిలటం అతడు కనిపెట్టగలిగాడు. అక్కడ ఏమీ మాట్లాడలేకపోయినాడు. అతడికళ్ళూ చెమ్మగిల్లాయి. అది ఆమె కనిపెట్టటం అతడి కిష్టంలేదు. అందుకని రైలు బయలుదేరటానికి ఇంకా గంట ఆలస్యమున్నా అతడు వెళ్ళిపోవటానికి ఉద్యుక్తుడైనాడు. ఆమె తలవంచుకుని అస్పష్టస్వరాన "ఇంకా కాసేపు వుండకూడదా," అన్నది. మామూలుగా వుండలేననితోచి అతడు బయలుదేరాడు. పోతూ పోతూ వెనక్కు తిరిగిచూస్తే ఆమె మొహం పాలిపోయివుండటం అతడికి స్పష్టంగా కనపడింది. అతడు నేరుగా ఇంటికి వెళ్ళి అద్దంలో తనముఖం చూసుకున్నాడు. తన ముఖమూ అలానేవుంది. అలావుండటం అతడి కిష్టంలేదు. అందుకని బాగా సబ్బుపెట్టి ముఖం కడుక్కున్నాడు. తిరువాత మళ్ళీ చూసుకున్నాడు. అలానేవుంది.

దువ్వెన తీసుకుని దువ్వుకోబోయాడు. దువ్వెన కనిపించలేదు. ఇలంతా బావురుమంటూ కన్పించింది. ఆ నిశ్శబ్దాన్ని ఆ నాలుగుక్షణాలే భరించలేకపోయాడు. ఇల్లంతా కొత్తగావుంది. అతడి హృదయంలో భయమూ, బాధా యేవగింపూ. ఏదో తెలీని కొత్త అనుభూతి పీకిసున్నాయి.

తాళం వేసుకుని బజారునపడ్డాడు. ఎటు పోవటానికీ తోచింది కాదు. పోయి పార్కులో కూచున్నాడు. ఎంతసేపో కూచో లేదు. ఏమీ తోచలేదు. ఆ రైలు వెళ్ళిపోయింది. సరస్వతి వెళ్ళిపోయి వుంటుంది అని చెప్పుకున్నాడు. అలా చెప్పుకోగానే అతడి కేమిటో దిగులైంది. అక్కడనుంచి లేచి వోక స్నేహితుని ఇంటికి వెళ్ళాడు, మనశ్శాంతికోసం. అక్కడకు వెళ్ళేసరికి స్నేహితుడూ, అతడి భార్యా వరండాలో కూర్చుని కులాసాగా కబురు చెప్పుకుంటూ విరగబడి నవ్వుకుంటున్నారు. ఆదృశ్యం చూడగానే ప్రకాశరావుకి గడచిపోయిన మధురక్షణాలు కళ్ళముందు మెదిలినట్టైంది. అతడికా దృశ్యం యెంతో ఇంపుగావుంది. అతణ్ని కదల్చివేసింది.

స్నేహితుడు యెదురువచ్చి తీసుకెళ్ళాడు. ఆ అమ్మాయి లోపలికి వెళ్ళింది. కాసేపు రేడియో విన్నారు. కాసేపు కబుర్లు చెప్పుకున్నారు. ప్రకాశరావుకి ఎన్ని కబుర్లు చెబుతున్నా యేమిటో మనసుకి దిగులుగానే వుంది. సినిమాకు వెళదామన్నాడు స్నేహితుడు. అక్కడే భోంచేసి రెండోఆట సినిమాకు బయలుదేరారు. సినిమాలో కూచున్నాడన్న మాటేకాని ప్రకాశరావుకి మనస్సులో మనస్సులేదు. సినిమా వదిలేసరికి వొంటిగంటపైనే అయింది.

స్నేహితుడికి వస్తానని చెప్పి రిక్షాలో కూర్చున్నాడు ప్రకాశరావు. ఇంటి సంగతి వూహించుకునేసరికి అతడికి భయమైంది. ఒక్కడూ...నిద్రపటకపోతే తోచిచావదు.

రిక్షా దిగి భారంగా ఇంట్లోకి వెళ్ళాడు. తాళంతీసి లోపలకు వెళ్ళాలి. వరండాలోకి అడుగుపెట్టాడు. చీకట్లో వోక మూల యెవరో నిట్టూర్పటం విన్నాడు తను. అతడి గుండె లాగిపోయినంత పనైంది. లైటు వేద్దామనీ తోచలేదు.

"ఎవరు?" అన్నాడు.

"ఇప్పటికి వచ్చారా—"

అతడికెంతో సంతోషమైంది. సరస్వతి ఎలా మాట్లాడుతోందో అతడి కర్థంకాలేదు.

"నువ్వెలా వచ్చావు?"

"మీరలాపోగానే, ఊరికి వెళ్ళ లేననిపించింది. వెంటనే దిగాను వచ్చేశాను. అవునండీ... నేను లేకపోతే ఇంతే గదా మీరు భోజనం చెయ్యలేదు. నిజం చెప్పండి, దిగులుతో యే పార్కులోనో ఇంతసేపూ గడిపారు. మంచిపనైంది. పాపిష్టిదాన్ని, నేను వచ్చేశాను. భగవంతుడు నాకు మంచి బుద్ధే పుట్టించాడు ఎప్పుడూ మీ మనసునొప్పించనండీ..."

చీకట్లోనే ఆమె యేడుస్తోందని అతడికి తెలిసింది. అతడికళ్లూ నీళ్ళు నిండాయి.

ఆమె యెదురుగానడిచింది.

దగ్గరగా వచ్చింది.

అతడు దగ్గరగా తీసుకున్నాడు ఆమెని.

★





ఇప్పుడు! పామాలివ్-
మీ సౌందర్య పోషణ కొరకు
భారతదేశపు అపూర్వమగు సౌందర్య పోషక తైలములతో తయారైనది

ఈ రోజునుంచే ఈ ఒకదానిలో, రెండు ఇమిడివున్న దానితో సౌందర్య పోషణకుపక్రమించండి!

1. పామాలివ్ యొక్క మీగడవంటి సమృద్ధియగు నురుగుతో శరీరమును శుభ్రపరచండి. అది దేహ మందలి మలినమును పోగొట్టి మీ చర్మ సౌందర్యమును కాపాడును.

2. సౌందర్యమును పెంపొందించే శుద్ధమైన సుగంధిత తైలములుగల పామాలివ్ సబ్బునువాడి మీ చర్మమును మృదువుగా, శ్వేతగా మరియు యౌవ్వనవంతముగా ఉంచుకోండి.




పామాలివ్
సౌందర్యమునిచ్చు సబ్బు

క్రొత్తది! దీని తాజాయైన పూల సువాసన చాల సేపు ఉంటుంది.